సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

- ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- పోలీస్ అకాడమీలో ప్రీ ప్రమోషనల్ శిక్షణ ప్రారంభం

శిక్షణలో మాట్లాడుతున్న ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): పోలీసు సిబ్బంది ఆర్థిక ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. రాజా బహద్దూర్ వెంకట రామారెడ్డి (ఆర్బీవీఆర్ఆర్) తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ)లో మంగళవారం ప్రీ ప్రమోషనల్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే డబ్బులను మంచి రాబడి వచ్చే రంగాల్లో పెట్టుబడి పెట్టాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఆర్బీవీఆర్ఆర్, టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిస్ట్ మాట్లాడుతూ.. ఫిర్యాదుదారులు, బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని తెలిపారు.

కుప్పకూలిన నిర్మాణరంగం

మొదటిపేజీ తరువాయి...

అధికారిక లెక్కలను పరిశీలించినా నిర్మాణరంగం క్రమంగా కుదేలవుతున్నదనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి. రియల్ఎస్టేట్, నిర్మాణ రంగాలంటేనే శివారు ప్రాంతాలు. అలాంటిది రెండేండ్లతో పోలిస్తే చుట్టూ మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో నిర్మాణ అనుమతుల్లో భారీ తగ్గుదల నమోదుకావడం క్షేత్రస్థాయి పరిస్థితికి అద్దం పడుతున్నది. 2019లో ఈ రెండు రంగాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఆ తర్వాత అనూహ్యంగా కొవిడ్‌తో లావాదేవీలు, క్రయవిక్రయాలు కాస్త మందగించాయే కానీ భారీ తగ్గుదల నమోదు కాలేదు. అందుకే కొవిడ్ సమయంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్మాణ రంగానికి లాక్‌డౌన్ నుంచి మినహాయింపు ఇవ్వాల్సి వచ్చింది. కొవిడ్ అనేది రెండు రంగాలకు ఒక స్పీడ్ బ్రేకర్‌గా మాత్రమే మారింది. కానీ, దూకుడును తగ్గించలేకపోయింది. నగరం చుట్టూ ఉన్న స్థానిక సంస్థల పరిధిలో 2021, 2022 సంవత్సరాల్లో అనుమతుల సంఖ్యను చూస్తే ఇదే విషయం అర్థమవుతుంది. ప్రధానంగా 2021 నుంచి 2022కు అనుమతులు 22% మేర పెరిగాయి.

పడిపోతున్న అనుమతులు

రాష్ట్రంలో 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 2024 ఆదిలో రియల్ ఎస్టేట్-నిర్మాణ రంగాల్లో కొంత మేర స్తబ్ధత నెలకొన్నా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మార్కెట్ ఇలాగే ఉంటుందని నిపుణులు సైతం అనుకున్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత హైదరాబాద్ రియల్ఎస్టేట్ నిర్మాణ రంగాలు ఊపందుకుంటాయని చెప్పారు. హైడ్రా దూకుడుగా నిర్మాణాల కూల్చివేత చేపట్టడంతో రేపో మాపో కోలుకుంటుందనుకున్న రియల్ ఎస్టేట్-నిర్మాణ రంగాల్లో అదే స్తబ్ధత కొనసాగడంతోపాటు తగ్గుదల మొదలైంది. 2023తో పోలిస్తే 2024లో 16 స్థానిక సంస్థల పరిధిలో అనుమతులు ఏకంగా 36% తగ్గాయంటే పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. దాని ఫలితంగానే రియల్టర్లు, బిల్డర్లు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. దాని పర్యవసానంగానే నిర్మాణ రంగంలో ఆత్మహత్యలు చోటుచేసుకోవడం దురదృష్టకరం.

మున్సిపాలిటీ	2022	2023	2024
ఆదిభట్ల	141	192	294
ఆమనగల్	68	70	65
బడంగ్‌పేట్	3,335	3,605	1,320
బండ్లగూడ జాగీర్	1,248	1,321	1,147
ఇబ్రహీంపట్నం	240	166	110
జల్‌పల్లి	97	166	116
కొత్తూరు	34	31	24
మణికొండ	86	843	263
మీర్‌పేట్	1,119	358	388
నార్సింగి	152	186	193
పెద్ద అంబర్‌పేట్	245	,097	790
షాద్‌నగర్	697	609	250
శంషాబాద్	24	74	43
శంకర్‌పల్లి	367	343	212
తుక్కుగూడ	168	112	114
తుర్కయాంజాల్	363	1,627	1,620

'ఇందిరమ్మ' గైడ్‌లైన్స్‌పై కాలయాపన

- నగరాలు, పట్టణాల్లో లక్షల దరఖాస్తులు పెండింగ్
- సొంత జాగాలు లేనివారు 90% పైనే

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): గ్రేటర్ హైదరాబాద్ సహా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం ఇంతవరకు జారీ చేయలేదు. ఒక్కో నియోజకవర్గంలో 3,500 చొప్పున ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వానికి గ్రేటర్ హైదరాబాద్‌లోని 25 నియోజకవర్గాలతో పాటు గ్రేటర్ వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల్లోని 40 అర్బన్ నియోజకవర్గాల్లో పేదల నుంచి దాదాపు 82 లక్షల దరఖాస్తులు వచ్చాయి. మార్గదర్శకాలు లేకపోవడంతో వాటిని పెండింగ్‌లో పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. తొలి దశలో జాగా ఉన్నవారికే ఇల్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో పట్టణ ప్రాంతాల్లోని పేదలు ఇంటిని పొందే అర్హత కోల్పోతున్నారు. మురికివాడల్లో నివసిస్తున్న పేదల్లో ఎక్కువ శాతం మందికి సొంత జాగాలు లేవు. వారంతా అనాదిగా ప్రభుత్వ భూముల్లోనే గుడిసెలు, కచ్చా ఇండ్లు నిర్మించుకొని కాలం వెళ్లదీస్తున్నారు. చాలా కాలం నుంచి వారు అక్కడే ఉంటుండడంతో కరెంట్, నల్లా కనెక్షన్లు మంజూరయ్యాయి. కానీ, ఇండ్ల పట్టాలు గానీ, ఆయా జాగాలపై యాజమాన్య హక్కులు సూచించే ధ్రువపత్రాలు గానీ లేవు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దాదాపు 10 లక్షల మందిలో 90% మందికి సొంత జాగాలు లేవు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం తదితర పట్టణాల్లో సైతం ఇంచుమించు ఇదే పరిస్థితి ఉన్నది. దీంతో వారంతా ఇందిరమ్మ ఇల్లు పొందే అర్హత కోల్పోయినట్టే.

పట్టణాల్లో రెండు విధాలుగా ఇండ్ల నిర్మాణం

ప్రభుత్వ జాగాల్లో అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇవ్వడం ఒక విధానమైతే, ప్రస్తుతం నివసిస్తున్న ప్రదేశం నుంచి పేదలను ఖాళీ చేయించి అదేచోట అపార్ట్‌మెంటు నిర్మించి అందరికీ కేటాయించడం మరో విధానం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం జియాగూడ, సికింద్రాబాద్ ప్రాంతాల్లో ఈ విధంగానే అపార్ట్‌మెంట్లు నిర్మించి లబ్ధిదారులకు అందించింది. ఇతర మురికివాడల్లో నివసిస్తున్నవారికి ప్రభుత్వ జాగాలు ఉన్నచోట డబుల్ బెడ్రూమ్ ఇండ్లను నిర్మించి ఇచ్చింది. ఇలా గ్రేటర్ హైదరాబాద్‌లోని లక్ష పేద కుటుంబాలకు ఇండ్లను సమకూర్చింది. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జాగాలు లేవనే కారణంతో పట్టణ పేదలకు ఇండ్లను మంజూరు చేయకుండా, కాలయాపన చేయడం విమర్శలకు తావిస్తున్నది.

స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు 30 వేలు లంచం

ధారూరు, ఫిబ్రవరి 11 : లంచం తీసుకుంటూ వికారాబాద్ జిల్లా ధారూరు ఎస్సై మంగళవారం ఏసీబీకి చిక్కాడు. ధారూరు మండలం నాగసముందర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఎస్సై వేణుగోపాల్‌గౌడ్ తన ప్రైవేటు డ్రైవర్ బీరప్ప ద్వారా రూ.30 వేలు లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు మంగళవారం రూ.30 వేలు లంచం ఇవ్వగా ఏసీబీ అధికారులు ఎస్సైని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

పరీక్షల తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): ఇంటర్, టెన్త్ పరీక్షలు ముగిసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్‌తో కలిసి ఎలక్షన్ కమిషన్ సంయుక్త కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.

కుంభమేళాకు వెళ్లివస్తూ.. ఏడుగురు దుర్మరణం

మొదటిపేజీ తరువాయి...

బస్సు నుజ్జునుజ్జయ్యింది. ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. బస్సులో ఇరుక్కుపోయిన మరో ఆరుగురిని స్థానికులు బయటకు తీసి జబల్‌పూర్ మెడికల్ కాలేజీకి తరలించి చికిత్స అందిస్తున్నారు. మినీ బస్సు వెనుక ఓ కారు కూడా ప్రమాదానికి గురైనప్పటికీ అందులో ఉన్నవారు సురక్షితంగా బయటపడినట్టు ఏఎస్పీ సూర్యకాంత్ శర్మ తెలిపారు.

నాచారంలో విషాదఛాయలు

ఈ ఘటన మృతులంతా నాచారంలోని రాఘవేంద్రనగర్, కార్తికేయ నగర్‌కు చెందినవారు. మంగళవారం తెల్లవారుజామునే బయలుదేరుతామని కుటుంబసభ్యులకు చెప్పారు. ఉదయాన్నే ప్రమాదవార్త తెలియడంతో రోదనలు మిన్నంటాయి. మృతుల్లో నవీన్, బాలకృష్ణ, సంతోష్, శశికాంత్, రవి, ఆనంద్ ఉన్నట్టు గుర్తించారు. మృతదేహాల తరలింపునకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించినట్టు మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్ తెలిపారు. ఈ ఘటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణలో లోపాలు

- కొన్ని కులాలకు తీవ్ర అన్యాయం
- లోపాలు సవరించి న్యాయం చేయాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి మందకృష్ణ విజ్ఞప్తి

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వర్గీకరణపై చర్చిస్తున్న మంద కృష్ణమాదిగ

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డితో మంగళవారం ఆయన భేటీ అయ్యారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణను చిత్తశుద్ధితో చేపట్టినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వానికి, సీఎంకు ఒక సోదరుడిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వర్గీకరణలో పలు సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. అసెంబ్లీలో చర్చించి, క్యాబినెట్ సబ్ కమిటీ, న్యాయ కమిషన్లను నియమించి, నివేదికలపై క్యాబినెట్‌లో చర్చించి, అసెంబ్లీలో నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేశామని తెలిపారు. లోపాలు, అభ్యంతరాలను క్యాబినెట్ సబ్ కమిటీతోపాటు కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సీఎం సూచనల మేరకు ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డితో మందకృష్ణ చర్చించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్లలో కొన్ని లోపాలున్నాయని స్పష్టంచేశారు. కొన్ని కులాలకు అన్యాయం జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రధానంగా వెనుకబడిన మాదిగ కులానికి అన్యాయం జరిగిందని తెలిపారు. 'గ్రూప్ బీ'కి కేటాయించిన రిజర్వేషన్లను 9 నుంచి 11 శాతానికి పెంచాలని కోరినట్టు వివరించారు. ఎక్కువ జనాభా ఉన్న నేత కానీలను మాలలున్న సీ గ్రూప్‌లో వేయడం వల్ల వారికి అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నదని పేర్కొన్నారు. జనాభా తక్కువగా ఉన్న కొన్ని కులాలను మొదటి గ్రూప్‌లో చేర్చి ఒక శాతం రిజర్వేషన్ ఇచ్చారని, అదే సమయంలో ఎక్కువ మంది ఉన్న బేడ బుడగ జంగాలను అత్యధికంగా వెనుకబడిన ఏ గ్రూపులో వేశారని తెలిపారు. అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిన మాలలకు జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ శాతం రిజర్వేషన్లు కేటాయించారని మండిపడ్డారు. వీటితోపాటు పలు అంశాలను సీఎంతోపాటు ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీకి వివరించినట్టు చెప్పారు.

మహిళా పోలీసులు 4,782 మందే

ఇచ్చినట్టు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి ఒక ప్రకటనలో వెల్లడించారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర పోలీస్‌శాఖలో అన్ని విభాగాల్లో మొత్తం 76,292 మంది అధికారులు, సిబ్బంది ఉండగా, వీరిలో మహిళా అధికారులు, సిబ్బంది 4,782 మంది మాత్రమే ఉన్నారు. వీరిలో ఎస్సీ నుంచి డీజీ స్థాయి వరకు 67 మంది, కానిస్టేబుల్ నుంచి డీఎస్పీ స్థాయి వరకు 3,642 మంది, ఏఆర్‌లో 1,073 మంది ఉన్నారు. మరో 868 మంది హోంగార్డులుగా ఉన్నారు. సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు పోలీస్‌శాఖ ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం

ఎస్సార్ విజయకేతనం..

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 11: జేఈఈ ఫలితాల్లో ఎస్సార్ విద్యా సంస్థల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్టు విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వల్లాల నాగసిద్ధార్థ(ఫిజిక్స్‌లో 99.97 పర్సంటైల్) సాధించి ఎస్సార్ కీర్తిప్రతిష్ఠను జాతీయస్థాయిలో నిలబెట్టినట్టు చెప్పారు. తాడిపర్తి తేజస్ ఉద్భవ్ రెడ్డి(99.83), మారం రాజవర్షిత్‌రెడ్డి (99.81), దిడ్డి ప్రజ్వల్‌కుమార్ (99.77), యాద భరణిశంకర్ (99.77), చల్లా అన్సిక(99.66), మేడ కార్తీక్ (99.66), జోగు అభిరాం (99.60), కడారి సంజయ్ (99.58), చిన్ని కమలావర్ధన్(99.58)తోపాటు మొత్తం 25 మంది విద్యార్థులు 99 పర్సంటైల్ సాధించినట్టు వివరించారు. విద్యార్థుల తోపాటు తల్లిదండ్రులు, అధ్యాపకులు, డైరెక్టర్లకు అభినందనలు తెలిపారు.

కేసీఆర్, కవితలను కలిసిన ఆర్జేసీ కృష్ణ

కేసీఆర్, కవితలతో ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం, ఫిబ్రవరి 11: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను; ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా నాయకుడు ఆర్జేసీ కృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎర్రవల్లిలో వ్యవసాయక్షేత్రంలో కేసీఆర్‌ను కలిసిన ఆర్జేసీ కృష్ణ.. ఈనెల 17న కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో కులగణన గురించి, కాంగ్రెస్ పాలనలో జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి కేసీఆర్ ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్సీ కవితను కూడా ఆర్జేసీ కృష్ణ కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

మాజీ మంత్రి కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరాటౌన్, ఫిబ్రవరి 11: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును హైదరాబాద్‌లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నివాసంలో వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. హైదరాబాద్‌లో మంగళవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నివాసం నందు జరిగిన సమావేశంలో జిల్లా నాయకులతో కలిసి బానోతు మదన్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. మదన్‌లాల్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయమే ధ్యేయంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కృషి చేస్తామని, పార్టీ శ్రేణులు కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

'వాడిన వంట నూనెను బయో డీజిల్‌గా వినియోగిద్దాం'

మాట్లాడుతున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్

రఘునాథపాలెం, ఫిబ్రవరి 11: వాడిన వంట నూనెను రీసైక్లింగ్ చేసి బయో డీజిల్‌గా వినియోగించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుదామని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ సూచించారు. ఖమ్మంలోని ప్రముఖ రెస్టారెంట్ల యజమానులతో నగరంలోని రెస్టారెంట్‌లో మంగళవారం నిర్వహించిన ఈకోనోవా ఎనర్జీ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రారంభించిన రూకో ద్వారా వంట నూనెను బయో డీజిల్‌గా సేకరించడంతో క్యాన్సర్, మతిమరుపు వంటి ప్రమాదాలను నివారించుకోవచ్చునని అన్నారు. వాడిన వంట నూనెను రోడ్ల వెంబడి వృథాగా పారబోయకుండా ఈ రూకో విధానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈకోనోవా ఎనర్జీ నిర్వాహకులు కొండా సాయినాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శిక్షణ సేఫ్టీ అధికారి శరత్‌కుమార్, ఆర్ఐ రామారావు, పోలాస్ యజమాని పోలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలి

ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు

ఎమ్మెల్సీ తాతా మధుకు బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

కారేపల్లి, ఫిబ్రవరి 11: ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు అన్నారు. మండల పరిధిలోని కొత్త తండా గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న తాతా మధుకు స్థానిక మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. నిర్వాహణ కమిటీ సభ్యుడు, సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్-అచ్చమ్మ దంపతులు ఎమ్మెల్సీ తాతా మధు తోపాటు అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో తోటకూరి పిచ్చయ్య, ముత్యాల వెంకటప్పారావు, ముత్యాల సత్యనారాయణ, రావూరి శ్రీనివాసరావు, దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, బానోత్ దేవ్లా నాయక్, అడప పుల్లారావు, ధరావత్ పాండ్యా నాయక్, చాగంటి కోటయ్య, మండిపూడి కోటి, ధరావత్ అచ్చమ్మ, భూక్యా బాలాజీ, అజ్మీర శంకర్, బాదావత్ రాందాస్, తేజావత్ సంతు, బాధావత్ శ్రీను, రమేష్, అజ్మీర సక్రు, మాలోతు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బోనస్, రుణమాఫీపై నివేదిక సిద్ధం చేయండి

- రైతులు అధిక దిగుబడి వచ్చే పంటలపై దృష్టి పెట్టాలి
- పంట పొలాల సందర్శనలో కలెక్టర్ ముజుమ్మిల్ ఖాన్

పొలం గట్టుపై నడుస్తున్న కలెక్టర్ ముజుమ్మిల్ ఖాన్

ముదిగొండ, ఫిబ్రవరి 11 : పంట విక్రయించినా బోనస్ అందని, రుణమాఫీ కాని రైతుల వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. గోకినేపల్లి గ్రామంలో మంగళవారం పర్యటించిన కలెక్టర్.. కాళ్లకు ఉన్న షూస్ తీసేసి పొలం గెట్లపై నడుస్తూ రైతులతో మాట్లాడారు. పలు సమస్యలను రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. యూనియన్ బ్యాంక్ సొసైటీ, వల్లభి ఐవోబీలో అర్హత ఉన్నా రుణమాఫీ కాలేదని వివరించారు. దీంతో అక్కడే ఉన్న వ్యవసాయాధికారిని కలెక్టర్ అడగగా.. సొసైటీ బ్యాంకులో ఆడిట్ జరిగినప్పుడు కొన్ని సమస్యల వల్ల వారు జాబితా పంపలేదని, ఇప్పటికే పలుమార్లు వారితో మాట్లాడామని చెప్పారు. రుణమాఫీపై జరిగిన పలు సమావేశాల్లో ఈ విషయం తన దృష్టికి ఎందుకు తేలేదని, అదే మీ డబ్బులు అయితే ఇలానే ఉంటానా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పై రెండు బ్యాంకుల అధికారులు దీనిపై బుధవారం తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అలాగే తమ పొలాల్లోకి మట్టి రోడ్డు కావాలని రైతులు అడగగా.. ఈజీఎస్ పనుల్లో భాగంగా వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్త శ్మశాన వాటిక కావాలని కోరగా.. గ్రామసభలో తీర్మానం చేసి పంపించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అధిక దిగబడి వచ్చే పంటలపై దృష్టి సారించాలని, సాదాబైనామాలో ఇప్పుడు దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. రైతుల సంక్షేమ పథకాలకు సంబంధించిన డబ్బులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేరే రుణాల కింద జమ చేయొద్దన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, ఏవో వేణు, ఆర్ఐలు వహీద, ప్రసన్నకుమార్, ఏఈవో మౌనిక పాల్గొన్నారు.

రెండు రోజులుగా నిలిచి పోయిన పత్తి విక్రయాలు

ముదిగొండ, ఫిబ్రవరి 11: సీసీఐ పత్తి విక్రయాలు రెండు రోజులుగా నిలిచి పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని న్యూ లక్ష్మీపురం శివార్లలో ఉన్న జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రంలో ఆధార్ సర్వర్‌లో సాంకేతిక సమస్య కారణంగా పత్తి కొనుగోళ్లు నిలిపి వేశారు. బయోమెట్రిక్, ఓటీసీ ద్వారా రైతు వివరాలు నమోదు చేస్తారు. వారం నుంచి పది రోజుల్లో రైతు ఆధార్ కు అనుసంధానమైన రైతు ఖాతాలో డబ్బులు జమ అవుతాయి. సాంకేతిక సమస్యతో బయోమెట్రిక్ పనిచేయక పోవడంతో ఓటీపీ రావడం లేదు దీంతో కొనుగోళ్లు నిలిపి వేశారు. సమస్యను ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెళ్లామనీ బుధవారం ఉదయం కల్లా పరిష్కారం అవుతుందని తెలిపారని సీసీఐ సిబ్బంది చెబుతున్నారు. తాము కిరాయి వాహనాల్లో పత్తి తీసుకొచ్చామనీ ఇప్పుడు అదనపు కిరాయి అడుగుతున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

తూతూమంత్రంగా 'ఇన్నర్ ఫోరం సభ'

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎంపీడీవో చాంబర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో

పార్టీల నాయకులు 'కోడ్'ను గుర్తుచేయడంతో తొలగించిన అధికారులు

రఘునాథపాలెం, ఫిబ్రవరి 11: ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈజీఎస్ సామాజిక తనిఖీపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇన్నర్ ఫోరం పేరుతో మంగళవారం నిర్వహించిన సభ తూతూమంత్రంగా జరిగింది. ఓవైపు ఎన్నికల కోడ్ ఉందంటూ ఇన్నర్ ఫోరం సభను ఎంపీడీవో చాంబర్‌లో నిర్వహించిన అధికారులు.. చాంబర్‌లో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోను తొలగించలేదు. దీంతో సభకు హాజరైన పలు రాజకీయ పార్టీల నేతలు ఈ విషయాన్ని గుర్తించి అధికారులను ప్రశ్నించారు. దీంతో అధికారులు అప్పటికప్పుడు హుటాహుటిన ఆ ఫొటోను తొలగించారు. సభలో సామాజిక తనిఖీ బృందం గుర్తించిన అంశాలను పనుల వారీగా సభలో వివరించారు. 40 గ్రామ పంచాయతీల్లో సుమారు రూ.11 కోట్ల పనులను నిర్వహించారు. రూ.11 కోట్ల పనులకు గాను ఉపాధి హామీ సిబ్బంది నుంచి కేవలం రూ.45,967, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం నుంచి కేవలం రూ.42,560 రికవరీ చేసేందుకు ఇన్నర్ ఫోరంలో వెల్లడించారు. ఏపీడీ చుంచు శ్రీనివాసరావు, జిల్లా ఉపాధి హామీ విజిలెన్స్ అధికారి సక్రియా, ఏపీడీలు వెంకటరాజు, శ్రీదేవి, సోషల్ ఆడిట్ సెక్షన్ అధికారులు శాస్త్రి, పవన్, ఎంపీడీవో అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భయంతో కాకుండా ప్రశాంతంగా చదవాలి

విద్యార్థులతో కలిసి మోటివేషన్ క్లాసులను వీక్షిస్తున్న డీఈవో

మధిర(చింతకాని), ఫిబ్రవరి 11: విద్యార్థులు భయంతో కాకుండా ప్రశాంతంగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో పదోతరగతి పరీక్షలపై విద్యార్థులకు మోటివేషన్ కెరియర్ గైడ్‌లైన్ క్లాసులను ప్రసారం చేశారు. చింతకాని మండలం కొదుమూరు పాఠశాలలో డీఈవో పదోతరగతి విద్యార్థులతో కలిసి వీక్షించారు. అనంతరం పదోతరగతి విద్యార్థులకు మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్, సైన్స్ పాఠ్యాంశాలను బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థులకు మరో 40 రోజుల్లో కామన్ పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఈ సమయంలో ఎలాంటి ప్రశ్నలు చదవాలి అనే సందేహాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ సమయంలో ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు తయారు కావాలని, ఆందోళన చెందుతూ పరీక్షలు రాయడం వల్ల ఫలితాలు సాధించడం కష్టమన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ